క్లుప్తంగా

పరారైన ఖైదీకి రెండేళ్ల జైలు

గన్నవరం: సబ్‌జైలుకు తరలిస్తుండగా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌ను నెట్టివేసి పరారైన నిందితుడికి గన్నవరం 12వ ఏఎంఎం కోర్టు బుధవారం రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. వివరాలిలా ఉన్నాయి. ఘంటసాల మండలం శ్రీకాకుళంకు చెందిన గరికే సుబ్బరాజు అలియాస్ బ్లేడ్ స్థానిక సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ ఏడాది ఏప్రిల్ 25న మరో కేసు విచారణలో భాగంగా పీటీ వారెంట్‌పై సుబ్బరాజును ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజు భీమవరం కోర్టుకు తీసుకువెళ్లారు. తిరిగి రాత్రి గన్నవరం తీసుకువచ్చి సబ్‌జైలులోకి పంపించే క్రమంలో అతనిని నెట్టివేసి సుబ్బరాజు పరారయ్యాడు. ఈ ఘటనపై హెడ్‌కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గన్నవరం పోలీసులు సుబ్బరాజును అరెస్ట్ చేశారు. ఈ కేసు విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడు సుబ్బరాజుకు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ 12వ ఏఎంఎం కోర్టు మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు.

4 లోగా రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు

పెడన: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం గుంటూరు వారు నిర్వహించిన పదో తరగతి, ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఈ నెల 25న విడుదలైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాలు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఏపీ ఓపెన్ స్కూల్. ఏపీ. జీవోవీ. ఇన్‌లో చూసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కృష్ణాజిల్లాకు సంబంధించి పదో తరగతిలో 515 మంది పరీక్ష రాయగా 351 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఇంటర్మీడియెట్‌లో 986 మందికి 774 మంది పాస్ అయ్యారని పేర్కొన్నారు. ఫలితాల్లో ఏమైనా సందేహాలుంటే పది, ఇంటర్ వారు రీ వెరిఫికేషన్ కోసం ఒక్కో సబ్జెక్టుకు రూ.200 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రీ కౌంటింగ్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.1000 చెల్లించి ఈ నెల 27 నుంచి ఆగస్టు నాలుగో తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. 2023–24 విద్యా సంవత్సరంలో పది, ఇంటర్ ప్రవేశాల కోసం ఈ నెల 27 నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓపెన్ స్కూల్స్ హెల్ప్‌లైన్ నంబరు 80084 03506లో సంప్రదించాల్సిందిగా డీఈవో సూచించారు.

టీడీపీ చర్యలపై వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆగ్రహం



గూడూరు సెంటర్‌లో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



విజయవాడ బెంజిసర్కిల్‌లో పవన్‌కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి కాగిత అజయ్, బీసీ సంఘ నాయకులు

గూడూరులో చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం

గూడూరు(పెడన): బడుగు బలహీన వర్గాలకు ప్రతినిధిగా రాష్ట్ర కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌పై టీడీపీ నాయకులు అనుచితంగా వ్యవహరించడంపై గూడూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలం నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు చంద్రబాబు నాయుడు కుటిల వైఖరిని ఖండిస్తూ బుధవారం గూడూరు సెంటరులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వందల సంఖ్యలో వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మచిలీపట్నం–విజయవాడ జాతీయ రహదారిపై చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పర్లం మహాలక్ష్మయ్యనాయుడు, ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణారావు, ఏపీఎస్‌ఎఫ్‌సీ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే ముసలి చంద్రబాబు అసలు రంగును మంత్రి జోగి రమేష్ బయట పెట్టారన్నారు. కుల, మత, రాజకీయ వర్గాల తారతమ్యం లేకుండా రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మంత్రి జోగి రమేష్‌కు వస్తున్న ప్రజాదరణ టీడీపీ నాయకులకు మింగుడు పడటం లేదన్నారు. దీనిని ఓర్వలేకే బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా ఉన్న మంత్రి జోగి రమేష్‌పై అక్కసు వెళ్లగక్కుతూ పనికిమాలిన చర్యలకు దిగజారుతున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో కూడా తమ ఓటమి ఖాయమని తెలిసి తీవ్ర ఒత్తిడిలో ఉన్న చంద్రబాబు, టీడీపీ శ్రేణులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి అనేక కుట్రలు పన్నుతున్నారన్నారు. ఇలాంటి దిగజారుడు చర్యలకు ఒడిగడితే సహించేది లేదని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు కవ్వింపు చర్యలకు దిగితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ దహనం

పటమట(విజయవాడతూర్పు): మంత్రి జోగి రమేష్‌పై జనసేన పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు నిరసనగా విజయవాడ బెంజ్ సర్కిల్లో రాష్ట్ర బీసీ సంఘం స్టేట్ సెక్రటరీ కాగిత అజయ్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం పవన్ కల్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కాగిత అజయ్ మాట్లాడుతూ మంత్రి జోగి రమేష్‌పై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారు కాబట్టే జోగి రమేష్ విమర్శలు చేశారన్నారు. 139 బీసీ కులాలకు ప్రతినిధి అయిన జోగి రమేష్‌పై జనసేన పార్టీ నేతలు ఇకపై అనవసర విమర్శలు చేస్తే పవన్ కల్యాణ్ ఎక్కడికి వచ్చినా అడ్డుకుంటామన్నారు. స్టేట్ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మోర్ల మహీధర్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మతి భ్రమించింది

మంత్రి ఆర్కే రోజా



గుడివాడరూరల్: ప్రతిపక్ష నాయకుడు, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు అల్జీమర్స్ వ్యాధి ముదిరిందని, దీంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. కృష్ణాజిల్లా గుడివాడలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో బుధవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు చాలాకాలం తర్వాత విలేకరుల సమావేశాలు పెట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు వ్యవసాయం, రైతుల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. రైతుల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని విమర్శించారు. అమరావతిలో 50 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాలు ఇళ్ల నిర్మించుకునేందుకు స్థలాలు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలోనూ అసైన్‌మెంట్ భూములను గుర్తించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాలకు చెందిన నిరుపేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఘనత జగన్‌మోహన్ రెడ్డిదన్నారు. ముఖ్యంగా లంక భూములపై నిరుపేదలకు హక్కు కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

గంజాయి గురించి మీరా మాట్లాడేది?

రాష్ట్రంలో గంజాయి సాగు యథేచ్ఛగా సాగుతోందని చంద్రబాబు అనడం సిగ్గుచేటన్నారు. టీడీపీ హయాంలో గంజాయి సాగు అడ్డగోలుగా జరిగిన సంగతిని అప్పటి మంత్రులు గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు బహిరంగంగానే చెప్పిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గంజాయిపై ఉక్కుపాదం మోపారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ప్రజలు చిత్తుగా ఓడించి 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ జెండా ఎగుర వేయడం ఖాయమని రోజా అన్నారు. సమావేశంలో గుడివాడ, మచిలీపట్నం, పామర్రు, అవనిగడ్డ ఎమ్మెల్యేలు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), పేర్ని వెంకట్రామయ్య(నాని), కైలే అనిల్‌కుమార్, సింహాద్రి రమేష్‌లు పాల్గొన్నారు.

పాడి గేదెల కొనుగోలుకు రుణాలు

- వైఎస్సార్ చేయూత పథకంలో భాగంగా ఇప్పటికే 8 వేల మందికి మంజూరు
- మరో 9 వేల మంది లబ్ధిదారుల ఎంపికకు ఆగస్టు 1 నుంచి ప్రత్యేక మేళాలు
- అధికారులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశం



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో వైఎస్సార్ చేయూత పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులకు పాడి గేదెల కొనుగోలుకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం జగనన్న పాలవెల్లువ, విద్యార్థుల డ్రాప్ అవుట్లు, హౌసింగ్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు గూగుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2020 నుంచి 2023 వరకు వైఎస్సార్ చేయూత ద్వారా 4,586 పాడిగేదెల కొనుగోలుకు రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. లబ్ధిదారులను జగనన్న పాలవెల్లువతో మ్యాపింగ్ చేశామన్నారు. ఇంకా మిగిలిపోయిన పాడి రైతులను మ్యాపింగ్ చేయాలని, ఇందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ఆగస్టు ఒకటో తేదీ నుంచి ప్రత్యేక మేళాలు

జిల్లాలో జగనన్న పాలవెల్లువలో పాడిగేదెల కొనుగోలుకు చేయూత ద్వారా 18,776 మంది లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ఇప్పటికే 8 వేల మందికి రుణాలు మంజూరు చేశామని, మిగిలిన 9 వేల మంది లబ్ధిదారుల ఎంపికకు ఆగస్టు 1 నుంచి 8వ తేదీ వరకు మేళాలు నిర్వహిస్తామన్నారు.

6వేల మంది బడి ఈడు పిల్లల గుర్తింపు

జిల్లాలో 6 వేల మందికి పైగా బడి బయట ఉన్న పిల్లలను గుర్తించామన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఇతర మండలాలు, జిల్లాలకు తరలి వెళ్లిన వారిని ఆయా ప్రాంతంలోని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న విద్యాకానుక కిట్లను తక్షణమే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

వర్షాల కారణంగా ఇళ్ల నిర్మాణ పనులకు కొంతమేర ఆటంకం ఏర్పడిందని, వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి అప్ లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ జేడీ విద్యాసాగర్, డీఈవో సీవీ రేణుక, హౌసింగ్ పీడీ ఎం.రజనీ కుమారి, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన ఏపీ మహిళ

మధిరలో రక్షించిన రెస్క్యూ టీం

మధిర: కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు యత్నించిన ఓ మహిళను ఖమ్మం జిల్లా మధిరకు చెందిన రెస్క్యూ టీం కాపాడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం తోటరాములపాడుకు చెందిన జైనాబీ కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకోవాలని మధిర సమీపంలోని వైరా నదిపై ఉన్న రాయపట్నం బ్రిడ్జి వద్దకు చేరుకుంది. బ్రిడ్జి పైనుంచి నదిలోకి దూకే యత్నం చేస్తుండగా సమీపాన ఉన్న ఆర్కే ఫౌండేషన్, రెస్క్యూ టీం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతితో పాటు జర్నలిస్ట్ రాజేష్ గమనించి అడ్డుకున్నారు. తనకు మాటలు పూర్తిస్థాయిలో రావని, ముగ్గురు పిల్లలు ఉండగా, భర్త మస్తాన్ పెట్టే చిత్రహింసలు భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో విషయాన్ని ట్రెయినీ ఐపీఎస్ అవినాష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన జైనాబీ కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు.



జైనాబీతో రామకృష్ణ, జ్యోతి దంపతులు

హ్యాండ్‌బాల్ రాష్ట్ర సంఘానికి గుర్తింపు



సత్యనారాయణరాజు

విజయవాడస్పోర్ట్స్: పెనుమత్స సత్యనారాయణరాజు కార్యదర్శిగా కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్‌ను గుర్తిస్తూ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(హెచ్‌ఏఐ) బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొన్నేళ్లుగా రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్‌కు పోటీ సంఘాలు పుట్టుకొచ్చి క్రీడాకారులను అయోమయానికి గురి చేశాయి. వీటన్నింటికీ చెక్ పెడుతూ రాష్ట్రంలో ఒకే సంఘానికి హెచ్‌ఏఐ గుర్తింపు ఇచ్చింది. హెచ్‌ఏఐ గుర్తింపు ఆదేశాలతో రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఇదే సంఘాన్ని గుర్తించింది. ఈ సంఘానికి అధ్యక్షుడిగా ఎస్.కృష్ణ కుమార్, కోశాధికారిగా పి.శివారెడ్డి ఉన్నారు.

డ్రెయిన్లలో పూడిక తీత

మచిలీపట్నం టౌన్: ఎమ్మెల్యే పేర్ని నాని ఆదేశాలతో నగరంలోని, నగర శివారులోని పలు ప్రధాన డ్రెయిన్లలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూడుకాడలను జేసీబీల సాయంతో తొలగిస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు ప్రధాన డ్రెయిన్‌లో కలిపే సబ్ జైలు డ్రెయిన్‌లో పూడిక తీత పనులు వర్షంలో సైతం చేపట్టారు. అలాగే ముంపు పొలాల్లో నుంచి వచ్చే నీరు త్వరితగతిన ప్రవహించేలా గుండేరులో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూడుకాడలను తొలగించే పనులు వేగంగా చేస్తున్నారు. పనులను వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), నాయకులు పర్యవేక్షించారు.

తూటికాడ తొలగింపు

మంగళాపురం(చల్లపల్లి): అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు సహకారంతో గొర్రుకోడు డ్రెయిన్‌లో తూటికాడ తొలగింపు పనులు జరుగుతున్నాయని మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు తెలిపారు. గ్రామంలో చేపట్టిన పనులను సర్పంచ్ నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ పేరం నాగిరెడ్డి బుధవారం పరిశీలించారు. సమస్య చెప్పిన వెంటనే స్పందించి జేసీబీని పంపించిన ఎమ్మెల్యే రమేష్‌బాబుకు, వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావుకు, డ్రెయినేజీ శాఖాధికారులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

నోటిని అదుపులో ఉంచుకోవాలి

పెడన: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి జోగి రమేష్‌లను ఉద్దేశించి జనసేన, టీడీపీ నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నారని, వీరు తమ నోళ్లను అదుపులో ఉంచుకోవాలని, లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ నాయకుడు గరికిపాటి వెంకట రామానాయుడు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గూడూరులో జనసేన, టీడీపీ నాయకులు మంత్రి జోగి రమేష్‌పై సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మంచి చేస్తున్నా పట్టించుకోకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా జనసేన సైనికులు నడుచుకోవడం చాలా బాధాకరమని చెప్పారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని నడుచుకుంటే మంచిదన్నారు. సమావేశంలో పెడన మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెడనలో 8.6 సెం.మీ వర్షపాతం నమోదు



పెడన: పెడనలో కురుస్తున వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. బుధవారం ఉదయం 8.6 సెం.మీ వర్షపాతం నమోదైంది. మంగళవారం 2.8, సోమవారం 8.3 సెం.మీటర్లు వర్షపాతం నమోదైంది. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు, రహదారులు, పంట పొలాలు నీట మునిగాయి.

ముమ్మరంగా ఓటర్ల సర్వే



గూడూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గూడూరు మండలంలో ఓటర్ల సర్వే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలోని ఓటర్లను, ఇంట్లో నివసిస్తున్న వారితో నిర్ధారించుకుంటున్నారు. ఏమైనా సవరణలు, తొలగింపులు ఉంటే నమోదు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా రామరాజుపాలెంలో ఓటరు సర్వే కార్యక్రమాన్ని తహసీల్దార్ బి.విజయప్రసాద్ పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి గడపకు వెళ్లి ఓటరు జాబితాల పరిశీలన కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా ఓటరు జాబితా రూపొందిస్తామని తెలిపారు.

భూ సర్వేకు సహకరించండి

గూడూరు: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన జగనన్న శాశ్వత భూరక్ష, భూ సర్వే పథకంలో భాగంగా ఆకులమన్నాడులో నిర్వహించే సర్వే ప్రక్రియకు రైతులు సహకరించాలని తహసీల్దార్ బి.విజయప్రసాద్ కోరారు. ఆకులమన్నాడు సచివాలయంలో బుధవారం భూ సర్వేపై గ్రామ సభ, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సర్వే అధికారులు ప్రతి కమతాన్ని సర్వే నిర్వహించి హక్కుదారులను రెవెన్యూ రికార్డులలో నమోదు చేస్తారని చెప్పారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి రైతులు సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు. సర్పంచి మహ్మద్ రఫీ, ఎంపీటీసీ సభ్యుడు కోళ్ల లక్ష్మణరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మున్నా, సర్వే డీటీ కె.సాయి పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యంపై ఫిర్యాదు

పెడన: పట్టణంలోని తోటమూలకు చెందిన యువకుడు కనిపించడం లేదని తండ్రి పెడన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మచిలీపట్నంలోని ఓ షాపింగ్‌మాల్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న కాసా బీమకోట మణికంఠ (24) ఈ నెల 24న విధులకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అన్ని చోట్లా, బంధువుల ఇళ్ల వద్ద ఆరా తీసినా ఫలితం లేదు. ఈ మేరకు యువకుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ రవిచంద్రకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పృథ్వీశ్వరుని ఆదాయం రూ.52,660

నదకుదురు(చల్లపల్లి): గ్రామంలోని ప్రాచీన దేవస్థానం బాలా త్రిపుర సుందరీ సమేత పృథ్వీశ్వర స్వామి వారి దేవస్థానంలో హుండీ కానుకల ద్వారా వచ్చిన ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఈ దేవస్థానం ప్రాచీన కాలం నుంచి ఉన్నప్పటికీ దేవదాయ శాఖ వారు రెండు నెలల కిందటే హుండీని ఏర్పాటు చేశారు. దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, దేవస్థానం ఈఓ యార్లగడ్డ శ్రీనివాసు పర్యవేక్షణలో హుండీ తెరిచారు. రెండు నెలలకు రూ.52,660 ఆదాయం లభించింది. కార్యక్రమంలో సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు, గ్రామ పెద్దలు మల్లుపెద్ది త్రివిక్రమరావు, అర్చకులు ప్రకాష్, హేమంత్ పాల్గొన్నారు.

కార్తికేయుని సన్నిధిలో అన్నదానం



నాగాయలంక: స్థానిక వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో నిత్యాన్నదాన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం చేశారు. గ్రామంలోని కిరాణా మర్చంట్ మునగాల మోహనరావు, లక్ష్మీ శ్యామల దంపతుల ఆర్థిక సహకారంతో అధిక శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. రాచంశెట్టి పాపారావు, పొన్నపల్లి చిన్నా పర్యవేక్షించారు.

మణిపూర్ మారణకాండ అమానుషం

చల్లపల్లి: మణిపూర్ రాష్ట్రంలో సాగుతున్న మారణకాండ అమానుషమని పాస్టర్ల సంఘ నాయకులు మేడికొండ మరియకుమార్, గుడిసేవ ప్రదీప్ అన్నారు. స్థానిక పార్వతమ్మ తోటలోని మరనాత ప్రార్థనా మందిరంలో చల్లపల్లి, ఘంటసాల మండలాల పాస్టర్ల సమావేశం బుధవారం నిర్వహించారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 31న జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించాలని సమావేశంలో నిర్ణయించారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి భారీ సంఖ్యలో పాస్టర్లు, క్రైస్తవులు బైక్ ర్యాలీగా మచిలీపట్నం వెళ్లి కలెక్టర్‌ను కలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించారు. సమావేశంలో గోల్కొండ ఏసురాజు, పల్లికొండ ఏసుదాసు, తాతా సత్యమూర్తి, గోల్కొండ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మోపిదేవి: తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తహసీల్దార్ కె. నవీన్‌కుమార్ బుధవారం తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున ముందస్తుగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జిగా సీనియర్ సహాయకులు మోపిదేవి శ్రీనివాసరావును నియమించామని, ఏమైనా ఇబ్బందులు ఉంటే సెల్: 81420 06123 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఓర్వలేకే విమర్శలు

వెంకటాపురం(మోపిదేవి): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు అన్నారు. వెంకటాపురం గ్రామ సచివాలయం వద్ద బుధవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. కడవకొల్లు మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో అభివృద్ధి జరిగి మంచి పేరు వస్తోందని చెప్పారు. దీనిని ఓర్వలేక టీడీపీ నాయకులు కుయుక్తులతోనే గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. సర్పంచ్‌లు తుమ్మా సోములమ్మ, గరికిపాటి వెంకటేశ్వరరావు(బుల్లి), తహసీల్దార్ కె. నవీన్‌కుమార్, ఎంపీడీఓ రామలింగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

బందలాయిచెరువులో కొవ్వొత్తుల ప్రదర్శన



బందలాయిచెరువు(అవనిగడ్డ): మణిపూర్ ఘటనల్లో నిందితులను కఠినంగా శిక్షించాలని బందలాయిచెరువు ఎస్సీ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. జైభీం భారత్ పార్టీ జిల్లా కన్వీనర్ సముద్రాల అంబేడ్కర్ మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టకుండా కేంద్ర, అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక పెద్దలు, అంబేడ్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

415 సర్టిఫికెట్ల అందజేత

నాగాయలంక: జగనన్న సురక్ష శిబిరాలు నాగాయలంక మండలంలో బుధవారం ముగిశాయి. నాగాయలంక-1, 2 సచివాలయాల పరిధిలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో 415 సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న సురక్ష శిబిరాల ద్వారా మండలంలోని 16 సచివాలయాల పరిధిలో మొత్తం 6,560 సర్టిఫికెట్లు అందజేశామని తెలిపారు. జెడ్పీటీసీ మోకా బుచ్చిబాబు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది వెంకట నారాయణ, మండల అధ్యక్షుడు భోగాది శేషగిరిరావు, ఎంపీటీసీ నాగప్రసాద్ పాల్గొన్నారు.

● **ఘంటసాల(అవనిగడ్డ):** ఘంటసాల మండలం కొడాలి సచివాలయం వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావ్, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, సర్పంచ్ చలపాటి రాణి, ఎంపీడీఓ కేవీ సుబ్బారావులు లబ్ధిదారులకు 345 సర్టిఫికెట్లను అందజేశారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

గూడూరు: కుండపోత వర్షాలను పురస్కరించుకుని గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తహసీల్దార్ బి.విజయ ప్రసాద్ తెలిపారు. వర్షాలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూంలోని సిబ్బందికి తెలియజేసి సహాయం పొందవచ్చన్నారు. కంట్రోల్ రూం 24 గంటలు పనిచేస్తుందని చెప్పారు.

తగ్గని వానలు.. ముంపుబారిన కాలనీలు


శివగంగ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పేర్ని నాని


కృత్తివెన్ను మండలం అడ్డపర్ర వద్ద వరిచేనులో నిలిచిన వర్షం నీరు


కోడూరు మండలం విశ్వనాథపల్లిలో నీట మునిగిన నారుమడులు

● రోడ్లపై నిలిచిన వర్షంనీరు
● సెలవు ప్రకటించిన విద్యాసంస్థలు

మచిలీపట్నం టౌన్: అల్పపీడన ద్రోణి కారణంగా నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మచిలీపట్నం నగరం తడిసి ముద్దయింది. నగర శివారు ప్రాంతాల్లోని పలు కాలనీలతో పాటు లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. నగరంలో బుధవారం ఉదయం 8 గంటల లోపు 86.20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదేశాలతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి. అయితే అప్పటికే విద్యాసంస్థలకు చేరుకున్న పలువురు విద్యార్థులు వర్షంలో తడుస్తూనే మళ్లీ ఇంటికి చేరుకున్నారు. కోనేరు సెంటర్, రేవతి సెంటర్, బస్టాండ్ ఆవరణ, బస్టాండ్ సెంటర్, జిల్లా కోర్టు సెంటర్లలో నీరు చేరడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులకు గురయ్యారు. నగరంలోని పలు డివిజన్లలోని పల్లపు కాలనీల్లో చేరిన నీటిని తొలగించారు.

ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పేర్ని నాని పర్యటన..

ముంపు బారిన పడిన సుందరయ్య నగర్, గుమస్తాల కాలనీ, టెంపుల్ కాలనీ, ఆదర్శనగర్, అరుణోదయ కాలనీ, బందరుకోట, గిలకలదిండి తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పేర్ని నాని బుధవారం పర్యటించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కాలనీల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సుందరయ్య నగర్ ప్రాంతంలో జలమయమైన శ్మశాన వాటికను ఆయన పరిశీలించారు. శివగంగ మేజర్ డ్రెయిన్‌లో నీటి పారుదలను పరిశీలించారు. రాడార్ కేంద్రం ప్రాంతంలో ప్రధాన డ్రెయిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ జి. చంద్రయ్య, ఇరిగేషన్ డీఈ మురళికి ముంపు నివారణ చర్యలపై ఎమ్మెల్యే పేర్ని నాని పలు సూచనలు చేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), కార్పొరేటర్లు మేకల సుబ్బన్న, శ్రీరామ్ చిన్న, తిరుమలశెట్టి ప్రసాద్, కో–ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, మాజీ కౌన్సిలర్ గూడవల్లి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.


బంటుమిల్లి మండలం ఆముదాలపల్లిలో నీట మునిగిన పంట పొలాలు

ముంపులోనే పొలాలు..

కృత్తివెన్ను: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. వరి పొలాలతో పాటు ఆక్వా చెరువులు మునిగిపోయాయి. గ్రామాల్లోని పల్లపు ప్రాంతాలు నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. వర్షం మరో రెండు రోజులపాటు కురుస్తుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు, ప్రజలు భయాందోళన వ్యక్తంచేస్తున్నారు. వర్షం కారణంగా ప్రజలు ఇళ్లకే పరిమితయ్యారు.

దివిసీమలో..

అవనిగడ్డ: దివిసీమలోని పలు ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయి. కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ, మోపిదేవి మండలాల్లో వర్షాలకు రెండు, మూడు రోజుల ముందు పోసిన నారుమళ్లు నీట మునగడంతో వచ్చిన మొలక కుళ్లిపోవడంతో పాటు గింజలు పోగులు పడతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుచోట్ల డ్రెయిన్లు పొంగి ప్రవహించడంతో పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయని రైతులు చెప్పారు. గత మూడు రోజుల్లో అవనిగడ్డ నియోజకవర్గంలో మొత్తం 598 మి.మీ వర్షపాతం నమోదుకాగా, సగటున 99 మి.మీ వర్షపాతం నమోదైంది.

లోతట్టు ప్రాంతాలు జలమయం..

కోడూరు: మండలంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షం ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అంతర్గత రహదారులు, ప్రధాన రహదారులపై నీరు నిలిచింది. యర్రారెడ్డివారిపాలెం, ఇస్మాయిల్‌బేగ్‌పేట, వీవర్స్ కాలనీ, ఉల్లిపాలెం, విశ్వనాథపల్లి గ్రామాల్లో వర్షం నీరు మోకాలి లోతులో నిలిచింది. రత్నకోడు, లింగన్నకోడు డ్రెయిన్లు నిండుకుండలా మారాయి. పొలాల్లో నీరు బయటకు పోయే పరిస్థితి లేకుండా పోయింది. వరినారుమళ్లు నీట మునగడంతో పాటు పలు ప్రాంతాల్లో విత్తనాలు గుట్టలుగా పోగులు పడ్డాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కొల్లేరును తలపిస్తున్న పంటపొలాలు..

బంటుమిల్లి: ఎడతెరిపిలేని వర్షాలకు పంటపొలాల గట్లు మునిగి కొల్లేరును తలపిస్తున్నాయి. పలు గ్రామాల్లో అంతర్గత రోడ్లు బురద కయ్యలుగా మారాయి. బుధవారం మండలంలో దాదాపు 27 సెం.మీ వర్షపాతం నమోదైంది. బంటుమిల్లి ప్రధాన కాలువ నుంచి దిగువకు వస్తున్న వర్షం నీరు మైనర్ డ్రెయిన్ల ద్వారా పెందుర్రు, పెదతుమ్మిడి మీడియం డ్రెయిన్లలోకి చేరి ఉప్పుటేరులోకి వెళ్లాల్సి ఉంది. ఈ రెండు డ్రెయిన్లలో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులు వెంటనే చేపట్టాలని మంత్రి జోగి రమేష్ స్వయంగా పరిశీలించి ఇటీవల ఆదేశించడంతో గురువారం నుంచి పనులు ప్రారంభించేందుకు డ్రెయినేజీ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. వెద చల్లిన పొలాలు, నాట్లకు సిద్ధం చేసిన నారుమడులు నీటిపాలు కావడంతో రెండోసారి సార్వా పనులు మొదలుపెట్టాల్సిందేనని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● **మోపిదేవి:** స్థానిక వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరానికి చెందిన గుత్తుల ఉదయ్ కిరణ్ వెండి చెంబు బుధవారం సమర్పించారు. అనంతరం 110 గ్రాముల వెండి చెంబు, రూ. 10 వేల విలువగల వస్తువును ఆలయ అధికారి కిషోర్‌కు అందజేశారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● ముందస్తు చర్యలు చేపట్టండి
● కలెక్టర్ రాజాబాబు

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. ఆయన చాంబర్ నుంచి బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ ఏ ఘటన జరిగినా తక్షణమే స్పందించి తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు. మచిలీపట్నం, కంకిపాడు, పెడన తదితర ప్రాంతాల్లో కాలువలు పొంగి పొర్లుతున్నాయని, వర్షంనీటిని ఎప్పటికప్పుడు యంత్రాలతో తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జలవనరుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని చెప్పారు. ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు నీరు విడుదల చేస్తున్న నేపథ్యంలో నదీతీర ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. అవసరమైతే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి కావాల్సిన తాగునీరు, భోజనం, వైద్యసహాయం కల్పించాలన్నారు.


టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో పాముకాటు విరుగుడు మందుతో పాటు అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. వైద్య, ఆరోగ్యశాఖాధికారులు సిబ్బంది ఎవరికి సెలవులు ఇవ్వరాదని, ప్రతి ఒక్కరినీ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జ్వరాల సర్వే చేసి ఎప్పటికప్పుడు అవసరమైన మందులు ఇవ్వాలన్నారు. తాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా పైప్ లైన్లు సజావుగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని చెప్పారు. ఎక్కడైనా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. విద్యుత్ స్తంభాలు వాలిపోయినా, పడిపోయినా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కాలువలు పొంగి నారుమడులు మునిగిపోతున్నాయని, అలా జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఏ పంటలు ఎంత మేరకు మునిగాయో వివరాలు తెలపాలన్నారు. మార్కెట్‌యార్డులు, గోదాముల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలపాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం బాగుండాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో జేసీ అపరాజితసింగ్, డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు ఐ. కిషోర్, పద్మావతి, విజయకుమార్, డీపీఓ నాగేశ్వర నాయక్, డీఎంహెచ్ఓ గీతాబాయి, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయాధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అల్లకల్లోలంగా హంసలదీవి సాగరతీరం

● ఈదురుగాలుల హోరు
● కోతకు గురైన ఇసుక తిన్నెలు

కోడూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో హంసలదీవి సాగరతీరం అల్లకల్లోలంగా మారింది. నాలుగు రోజుల నుంచి పాలకాయతిప్ప బీచ్ వద్ద సముద్ర అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతూ బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. బుధవారం సముద్రం అలలు సుమారు 500 మీటర్ల మేర ముందుకు చొచ్చుకు వచ్చి ఇసుకతిన్నెలను బలంగా తాకుతున్నాయి. సముద్రం నీరు డాల్ఫిన్ భవనం చుట్టూ చేరింది. బీచ్ నుంచి పవిత్ర కృష్ణా సాగర సంగమ ప్రాంతం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర ఇసుకతిన్నెలు నాలుగు అడుగుల మేర కోసుకుపోయి భయానకంగా మారింది. సముద్రంలో భారీ గుంతలు ఏర్పడటంతో పాటు నీటి రంగు కూడా మారిందని స్థానిక మత్స్యకారులు తెలిపారు. బుధవారం ఉదయం నుంచి తీరంలో ఈదురుగాలుల తీవ్రత కూడా అధికంగా ఉండడంతో తీరం భీకరహోరుతో ధ్వనించింది.


తీరంలో కోతకు గురైన ఇసుక తిన్నెలు

బీచ్ గేట్లు మూసివేత..

సాగరతీరంలో పరిస్థితులు పూర్తిగా మారిపోవడంతో పాలకాయతిప్ప మెరైన్ పోలీసులు, అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాలకాయతిప్ప కరకట్ట వద్ద సాగరతీరం గేట్లను మూసివేశారు.

పర్యాటకులను బీచ్‌లోకి వెళ్లకుండా నిషేధాజ్ఞలు జారీ చేశారు. అల్పపీడనం పోయి సముద్రం శాంతించే వరకు ఈ నిషేధాజ్ఞలు కొనసాగుతాయని, పర్యాటకులు తమకు సహకరించాలని మెరైన్ పోలీసులు కోరారు.

ఆస్పత్రి సమగ్రాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



చల్లపల్లి: గ్రామంలోని కస్తూరీబా మెమోరియల్ ప్రభుత్వాస్పత్రిని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు తెలిపారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. నాడు–నేడు ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆస్పత్రి వార్షిక నివేదిక ఆమోదించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో అధునాతన సౌకర్యాలతో సీహెచ్‌సీని విస్తరించామని వివరించారు. సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జ్ఞానరత్న, ఏపీ ఎంఎస్ ఐడీసీ డీఈఈ పి.వేణుగోపాల్, ఎంపీడీఓ సీహెచ్.చినరాట్నాలు, ఆస్పత్రి డైరెక్టర్ అబ్దుల్ కరీం, వైద్యులు పాల్గొన్నారు.

ముంపు పొలాల పరిశీలన

పెడన: మండలంలో కురుస్తున్న అధిక వర్షాలకు సుమారు 6,500 హెక్టార్లలో వరి పంట ముంపునకు గురైందని పెడన ఏఓ జీవీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో ముంపుబారిన పడిన పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. 15 రోజులు దాటిన వరి మొలకలు ముంపును తట్టుకుంటాయన్నారు. 15 రోజుల లోపు ఉన్న వరి మొలకలు మూడు రోజులుంటే దెబ్బతింటాయని చెప్పారు. రైతులు దెబ్బతిన్న మొలకల స్థానంలో కొత్తగా వరినాట్లను వేసుకోవడం లేదా స్వల్పకాలిక రకాలైన విత్తనాలను వేసుకోవాలని ఏఓ సూచించారు.